జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 21 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## రూ. 2 లక్షల 50 వేల ఎల్వోసీ అందజేత



### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

*జగిత్యాల, జనవరి20, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి హర్షిత కడుపులో ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్థితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల ఎల్ఓసి నీ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు దుమాల రాజకుమార్, పేట భాస్కర్, దూడ వెంకటేశ్, రాజేశం, పవన్, ఎల్ శెట్టి గంగారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.






## రోడ్డు ప్రమాదాల నివారణలో...
# అందరూ భాగస్వాములు కావాలి...

**పిల్లల భద్రతే మాకు ముఖ్యం**

స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం.

విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి చే జరిచేయబడిన ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉండాలి.

స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపరాదు.

జిల్లా ఎస్పి అశోక్ కుమార్

*జగిత్యాల క్రైమ్ జనవరి 20 ప్రజా జ్యోతి:*

రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్ నెస్, స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ హాజరు కావడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన

మిగతా 2 లో...



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

### అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత

*జగిత్యాల బ్యూరో, జనవరి 20, ప్రజాజ్యోతి:*

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా

మిగతా 2 లో...

## ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు



### ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు

### లబ్ధిదారుల ఎంపిక

### లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో, జనవరి 20, ప్రజాజ్యోతి:*

ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక గురించి నేటి నుంచి అనగా తేదీ 21 జనవరి 2025 నుంచి 24 జనవరి 2025 వరకు జగిత్యాల జిల్లాలోని మండలాలలో , మున్సిపల్ పరిధిలో

మిగతా 2 లో...

## బ్యాంకులు, ఏటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

### ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




*జగిత్యాల క్రైమ్, జనవరి 20, ప్రజాజ్యోతి:*

బ్యాంకులు ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో సోమవారం బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం

మిగతా 2 లో...

## ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు





(మొదటి పేజీ తరువాయి...)

వార్డు నందు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ఎంపిక కొరకు ప్రజల నుంచి ఎలాంటి ఆక్షేపణలు తీసుకొనుటకు జగిత్యాల జిల్లాలో ని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు మరియు గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు అగ్రికల్చర్ ఆఫీసర్స్ తాసిల్దార్ ఎంపీడీవోస్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ డివిజన్ అధికారులు మరియు మండల స్పెషల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు రేపటినుండి జరగబోయే గ్రామసభల నిర్వహించుటకు తీసుకోవాల్సిన మార్గదర్శకాలను తెలుపటం జరిగినది ఈ కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డిపిఓ డిఆర్డిఓ డీఎస్ఓ హౌసింగ్ గిఫ్ట్ ఇయ్యి పాల్గొనడం జరిగింది మరియు జిల్లా కలెక్టర్ ప్రజలు ఎట్టి గ్రామ సభలలో పాల్గొని వారికి ఎలాంటి ఆక్షేపదాలు ఉన్న , అర్జీలను సమర్పించుటకు కోరినారు ఎవరికైనా లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో సంబంధిత పంచాయతీ కార్యదర్శి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాసిల్దార్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ కి9666234383 తెలియజేయుటకు కోరడం జరిగినది.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ SP భీమ్ రావ్, జగిత్యాల ఆర్,డి,వో మధు సూదన్, డి,ఆర్,డి,వో రఘు వరణ్, ఏ,వో హన్మంత రావు మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో... అందరూ భాగస్వాములు కావాలి...

(మొదటి పేజీ తరువాయి...)

పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయోలేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్, ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, డి టి ఓ శ్రీనివాస్, ఆర్ ఐ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, పోలీస్ సిబ్బంది, స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.





# బ్యాంకులు, ఏటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో పె 129 బ్యాంకులు, సుమారు 90 ఎటిఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలన ఎ టీ ఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, ఎటిఎంల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యతలేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్ లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంక్, ఎటిఎంల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీలపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదే విధంగా డి వి ఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డి వి ఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు. ఏ టి ఎం లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్ లైన్ మరియు పోలీస్ స్టేషన్ ల సంప్రదింపు నంబర్ లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు. బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరును తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ఈ సమావేశం లో డిఎస్పీ రఘు చందర్ ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# మానస వికలాంగులకు అన్నదానం చేసిన దంపతులు



**సుల్తానాబాద్ జనవరి 20(ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉన్నవారికి సోమవారం వనజ –వెంకటరమణ దంపతులు అన్నదానం చేశారు..సుల్తానాబాద్ లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఉంటున్న వికలాంగులకు వీరు అన్నదానం చేసి వారికి ఆశీస్సులు అందజేశారు వెంకటరమణ వనజా దంపతుల కుమార్తె స్రవంతి నాగేంద్రబాబుల వివాహ వార్షికోత్సవం పురస్కరించు కొని మానసిక వికలాంగులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు ఇలా ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అయిన శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కూకట్ల నాగరాజు కందునూరి కుమార్, భాగ్యలక్ష్మి, సదయ్య సతీష్ శ్రీను, గజబింకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్ష

**గోదావరిఖని, జనవరి 20(ప్రజాజ్యోతి)**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీవన్ జియం కార్యలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు.పరేడ్,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబందించి ఈ ప్రాంతంలోని వివిధ పాఠశాలల ప్రిన్స్ ఫాల్స్ తో సింగరేణి అధికారులు సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.ఈ నెల 26న స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని,దేశ భక్తి ఉట్టి పడేలా స్కూల్ విద్యార్థులచే నృత్య కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులు సూచించారు.పర్సనల్ డీజీఎం డి.కిరణ్ బాబు,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,హనుమంత రావు,కో–ఆర్డినేటర్లు మేడి తిరుపతి,నగునూరి రవి కుమార్ తో పాటు పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి స్కూల్,శ్రీరామ విద్యా నికేతన్,గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్,సెంట్ పాల్ స్కూల్,ఎస్.వి.కాన్సెప్ట్ హై స్కూల్, బ్రిలియేంట్ గ్రామర్ స్కూల్,సేక్రాడ్ హార్ట్స్ స్కూల్,ఉషోదయ స్కూల్,సరస్వతి శిశు మందిర్ స్కూల్,ఇండో అమెరికన్ స్కూల్ ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



# 100 సంవత్సరాల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన రాజకీయ పార్టీ సీపీఐ

★ రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మండలంలో మళ్ళీ ఎర్రజెండా ఎగురవేయాలి

★ సీపీఐ శ్రేణులకు జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు





**చిగురుమామిడి,జనవరి 20(ప్రజాజ్యోతి)**

భారతదేశ గడ్డపై వందేళ్ల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు. ర్యాలీ అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం నా జన్మహక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో దోపిడీ లేని,అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక,ప్రజా దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాల కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐ అని, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేటికీ సిపిఐ మనుగడ కొనసాగుతుందని,దేశంలో 530కి పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాలని పోరాటాలు నిర్వహించినదని,వర్గ దోపిడీకి పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టించే పార్టీ సిపిఐ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత కార్మికులకు అన్ని వర్గాల ప్రజలకు,భారత రాజ్యాంగానికి లోబడి పౌరులకు హక్కులు కావాలని, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం దేశ పాలకులపై అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని, దేశంలో రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు చట్టం లాంటి అనేక ప్రజలకు ఉపయోగపడే విధంగా సిపిఐ పోరాటాలు నిర్వహించి సాధించిన విజయాలుగా చెప్పవచ్చని, దేశంలో ఉన్న ప్రజానీకం స్వేచ్ఛగా తమ హక్కుల కోసం ప్రశ్నించే తత్వాన్ని కలిగించినది ఎర్రజెండా నేననిపార్టీ. దేశంలో 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ సిపిఐ అని,1925లో ఆవిర్భవించిన సిపిఐ 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ నేపథ్యంలో సంవత్సరం పాటు ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటామని, 100 సంవత్సరాల ఉద్యమాలను పోరాటాలను,విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలంలో మండల ఆవిర్భావం నుం డి కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్నదని, అలాంటి మండలంలో గతంలో మండల పరిషత్ అధ్యక్షులుగా జెడ్పిటిసిగా అత్యధిక సర్పంచులుగా ఈ మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసింది సిపిఐ ప్రజాప్రతినిధులైనని, తిరిగి మళ్లీ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మండలాన్ని కైవసం చేసుకుని మండలంలో ఎర్రజెండా ఎగురవేయాలని వెంకటరెడ్డి సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీపీఐ కి చిగురు మామిడి మండలం గుండెకాయ లాంటిదని అలాంటి మండలంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మండలంలో అనేకమంది అమరవీరులు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన చరిత్ర ఉందని, అమరవీరుల త్యాగాల ను స్మరించుకుంటూ సిపిఐ ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గత వైభవాన్ని తీసుకురావడం కోసం స్థానిక నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా పార్టీ వైపు నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల రాజయ్య,బోయిని పటేల్, బూడిద సదాశివ,ఎనగందుల రాజయ్య, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ ఆలేటి రాజిరెడ్డి,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి, మా జీ సర్పంచ్ లు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



**సుల్తానాబాద్, జనవరి 20 (ప్రజాజ్యోతి):**

నవంబర్ 7 2024 కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలుర స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం సంప్రీత్ ఏడవ తరగతి విద్యార్థి ఈనెల 21,22,23 తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి కి ఎంపి క కావాలని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళిక

### జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్ జనవరి 20(ప్రజాజ్యోతి)**

సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతట అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతో పాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని గౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా జట్టుకు గోల్డ్ మెడల్స్

**కరీంనగర్ టౌన్,జనవరి 20, (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన 46వ తెలంగాణ స్టేట్ లెవెల్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో కరీంనగర్ జిల్లా జట్టుకు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఉమ్మాడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ సోమవారం తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా పై ఫైనల్ లో 18–16 స్కోర్ తో గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, డిఆర్ఓ పవన్ కుమార్,బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్, ఎస్జిఎ ఫ్ఐ వేణు మాధవ్,సంయుక్త కార్యదర్శి నెమలికొండ ప్రభాకర్,రెఫరీస్ బోర్డు కన్వీనర్ ఇంద్రసేన రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి ):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై జరిగిన దాడికి నిరసనగా ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కానిగంటి రాజమౌళి, పిఆర్టియు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నడిపల్లి వెంకటేశ్వరరావు, టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షుడు గొల్ల గంగాధర్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### – కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్

**హుజురాబాద్, జనవరి 20, ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని, ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలు పేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.

## గ్రామసభ కొడిమ్యాల మండల షెడ్యూల్ విడుదల

**కొడిమ్యాల, జనవరి 20, (ప్రజాజ్యోతి ):**




కొడిమ్యాల మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామసభ షెడ్యూల్ ను విడుదల చేసినట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు. ఈనెల 21 నుంచి 24 వ తేది వరకు గ్రామపంచాయతీలోని గ్రామసభల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. కాగా అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాల్లో తేదీల వారీగా గ్రామసభల్లో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21వ తేదీన శనివారం పేట, దమ్మాయిపేట, చింతల్లపల్లి, నర్సింహులపల్లి, తుర్కాశినగర్, రాంసాగర్, 22వ తేదీన హిమ్మత్రావు పేట, కొండాపూర్, గౌరాపూర్, కొడిమ్యాల, 23 వ తేదీన తిర్మలాపూర్, రామకిష్టాపూర్, సూరంపేట, తిప్పాయిపల్లి, అప్పారావు పేట, నాచుపల్లి, పూడూర్, 24 వ తేదీన చెప్యాల, నల్లగొండ, శ్రీరాములపల్లి, గంగారాం తండా, డబ్బు తిమ్మాయపల్లి, కొనాపూర్, నమిలికొండ గ్రామాల్లో ఈ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# పదవి విరమణ వయసు పెంపుదల వద్దు







**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి ):**

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చొప్పదండి మండల శాఖ సమావేశం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇటీవల చాలా పత్రికల్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచుతున్నట్లు వార్తలు వస్తున్నాయనీ, దీనిపైన ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఎవరు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఇవాళ ఉద్యోగులు ఎవరు పదవి విరమణ వయస్సును పెంచాలని కోరుకోవడం లేదనీ, ఇది భవిష్యత్ తరాలకు లేదా నిరుద్యోగ యువకులకు గొడ్డలి పెట్టు లాంటిదనీ అన్నారు. అనేక మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్ల వెంట వేలాది రూపాయలు ఖర్చు పెట్టి తిరుగుతున్నటువంటి సందర్భంలో ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం వల్ల ఇది నిరుద్యోగతను పెంచుతుందన్నారు. ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసును పెంచే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల అనేక బిల్లులు గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉంటున్నవనీ తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసినటువంటి ఉపాధ్యాయుల పేన్షనరీ బెన్ఫిట్స్ కూడా లక్షలాది రూపాయలు పెండింగ్లో ఉన్నాయనీ, చాలామంది కూతుర్ల వివాహాలు, ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకో లేకుండా అప్పుల పాలైనటువంటి పరిస్థితి ఉన్నదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు ఉద్యోగ విరమణ చేసిన పెన్షనరీ బెనిఫిట్స్ ను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. డి.టి.ఎఫ్. జిల్లా శాఖ కార్యదర్శి సముద్రాల అంజయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం దాటిందనీ, ఎన్నిక లకు ముందు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తా అనే హామీ ఇచ్చినటువంటి ప్రభుత్వం మరి ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయి, నాలుగు డీఏలు విడుదల చేయనటువంటి పరిస్థితి ఉన్నదన్నారు. డిఎ లు వెంటనే విడుదల చేయాలనీ, అలాగే గత ప్రభుత్వం పిఆర్సి కమిటీని వేసి రెండు సంవత్సరాలు కావస్తున్నందున ఆ కమిటీ రిపోర్టును తెప్పించుకోకపోవడం శోచనీయమన్నారు. వెంటనే పిఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో చొప్పదండి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖకు నూతనంగా కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా గుర్రాల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉత్కం వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా ముద్దసాని శ్రీనివాస్, గట్టు జయలక్ష్మి, కార్యదర్శులుగా ఎస్. సురేందర్, జి. వీరేషం, ఏ.హరిలీల, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా గౌడ వెంకటస్వామి, సభ్యులుగా జి.యశోద, బి.రాజ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా ఎండి షరీఫ్, ఎం.శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు కానుగంటి రాజమౌళి, ఎన్నికల పరిశీలకులుగా సముద్రాల అంజయ్య వ్యవహరించారు.

## మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

### – ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం

**హుజురాబాద్, జనవరి 20, ప్రజా జ్యోతి :**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమాల సృష్టికర్త మందకృష్ణమాదిగ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులు పసుల రామ్మూర్తి, జూపాక సుధాకర్ లపైన తెలంగాణ ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం డిమాండ్ చేశారు. మందకృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని సోమవారం హుజూరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత 30 సంవత్సరాలుగా మాదిగలకోసం, సమాజం లోని అన్ని వర్గాల ప్రజల కోసం తమ కుటుంబాన్ని పక్కనపెట్టి గుండె జబ్బుల పిల్లల కోసం, వృద్ధుల, వితంతువుల కోసం ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించి పెట్టిన కృష్ణ మాదిగ పై మాలమహానాడు నాయకులు విమర్శలు చేయడం వారి అవివేకం అని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 ఉప కులాలకు సమన్యాయం జరగాలని అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ పోరాటం చేస్తున్న మందకృష్ణమాదిగపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మాల మహానాడు నాయకులు తమ తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి ప్రభాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుడు కలవల మల్లయ్య, అడ్వకేట్ కల కోటి శ్రావణ్, బొడ్డు సంజీవ్, మొలుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఖని లో మాదిగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**గోదావరిఖని, జనవరి 20(ప్రజాజ్యోతి )**

గోదావరిఖనిలో వివిధ మాదిగ సంఘాల సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కాసిపేట, లింగయ్య మాదిగమిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఎమ్మార్పీఎస్ రామగుండం ఇన్చార్జి రేణిగుంట్ల సాగర్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. మాదిగ ఉపకులాలు మాదిగ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాదిగ నాయకులు, మున్సిపల్ కార్మిక నాయకులు సింగరేణి కార్మిక నాయకులు హాజరయ్యారు. రామగుండం నియోజకవర్గం మాదిగ ఐక్య వేదిక కన్వీనర్ గా మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య, కో–కన్వీనర్ గా మాదిగమిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య తో పాటు 25 మంది సభ్యులతో కమిటీ ని ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో వేయి గొంతులో లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేతల పిలుపునిచ్చారు. ఊరూర, గ్రామ గ్రామాన తిరుగుతూ కవులు కళాకారులను మమేకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. మాదిగ ఐక్య వేదిక, మాదిగ మిత్ర మండలి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భుషిపాక సంతోష్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కవ్వంపల్లి స్వామి వడ్డేపల్లి శంకర్, పర్లపెల్లి రవి, కార్పొరేటర్ పాముకుట్ల భాస్కర్, సిఐటియు నాయకులు యాకయ్య, దాసరి ఎల్లన్న, తడగొండ నర్సయ్య, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి నర్సింగ్, కాలువల సంజీవ్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్, బొంకురి మధు, కాంపెల్లి సతీష్, బిజెపి యువ నాయకుడు మచ్చ విశ్వాస్ మాదిగ హక్కుల దండోరా వడ్లురి శ్రీనివాస్, కొట్టపెల్లి దుర్గ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె బాబు, కన్నూరి ధర్మేందర్, ప్రభాకర్, రాసపల్లి రవి, కుమార్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు చిలక శంకర్, సిపిఐ నాయకులు శనిగారపు చంద్రశేఖర్, రేణిగుంట్ల ప్రీతం, ఎలుక పెల్లి సురేష్, అడ్వకేట్ ఇరువురాళ్ల సంతోష్, కనుకుంట్ల సమ్మయ్య, దళిత సంఘం నాయకులు కలవల మహేందర్, మచ్చ విశ్వాస్, డాక్టర్ అసంపల్లి ఆనంద్ బాబు, మామిడిపల్లి శ్రీనివాస్, ముత్యాల సర్పంచి లావణ్య నాగరాజు, అల్లి గణేష్, ఎస్సీఆర్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల, అజయ్, కుక్క గంగా ప్రసాద్ పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్







**జగిత్యాల్ టౌన్,జనవరి 20, (ప్రజా జ్యోతి ).**

జగిత్యాల పట్టణ14 వార్డు లో 60 లక్షలతో.15 వార్డు లో 20 లక్షలతో 31వార్డులలో 20లక్షల నిధులతో మొత్తంగా 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,14 వ వార్డులో ఎస్సి కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు కూతురు పద్మ (శేఖర్ ),తోటమల్లికార్జున్,ఆజార్,బాలేశంకర్,ఏఈ శరణ్,కౌన్సిలర్ లు నాయకులు,ఆయా వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ భవన్ లో చార్టర్ నైట్ వేడుకలు

**చొప్పదండి, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి 17వ చార్టర్ నైట్ వేడుకలు లయన్స్ భవన్లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక రైతుకి ఉచితంగా స్ప్రేయర్, నిరుపేద మహిళకు కుట్టుమిషన్, 20మంది నిరుపేదలకు దాతల సహకారంతో దుప్పట్లు లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ క్లబ్ సేవలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సమాజ సేవలు అవసరార్థులను గుర్తించి సేవలు చేయాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం మాట్లాడుతూ చొప్పదండి లయన్స్ క్లబ్ ను జిల్లా లోనే అత్యుత్తమ క్లబ్ గా నిలబెడతానని అన్నారు. ఈ



సందర్భంగా స్పెషల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ , చార్టర్ నైట్ వేడుకలు నిర్వహించారు.క్లబ్ చార్టర్ సభ్యులు కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, పెద్ది లక్ష్మి కాంతం, తాటికొండ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి లో నూతనంగా చేరిన 19మంది ట్రస్ట్ సభ్యులను లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం, కార్యవర్గం సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం,రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం, క్యాబినెట్ ట్రెజరర్ ఇరుకుల్ల ఆనంద్,మైక్రో క్యాబినెట్ సభ్యులు రామాంజనేయులు, జిల్లా 320జి జిఎంటి కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా అధికారిక పర్యటన కో ఆర్డినేటర్ పాత శేఖర్, రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ కామని శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం , సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, ట్రెజరర్ తొడుపునూరి, సత్యనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ వల్లాల కృష్ణహరి, ప్రోగ్రాం కో చైర్మన్ తొడుపునూరి లక్ష్మయ్య, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, తాటికొండ శ్రీనివాస్,కొల్లూరి జితేందర్,చింతల రవి,గోలి మధుసూదన్ రెడ్డి, రీజియన్ సెక్రటరీ మునీందర్ రెడ్డి, క్లబ్ సభ్యులు వల్లాల జగన్,నలుమాచు సుధాకర్, దూస రాము,మాదూరి శ్రీనివాస్, కొల్లూరి ఆంజనేయులు, సిరిపురం రాజు, తాటిపెల్లి శివ, తాటిపెల్లి అంజయ్య, తాటిపెల్లి సందీప్,బొల్లం సాంబమూర్తి , కోడూరి కృష్ణ మూర్తి, పిట్టల వెంకటేష్, పెద్ది మురళి కృష్ణ, తొడుపునూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్ తప్పిదం - చేజారిన రుణమాఫీ

**– మేనేజర్ అత్యుత్సాహంతో ఖాతాల్లో జామ కానీ 54 లక్షల 12 వేల రూపాయల రుణమాఫీ నిధులు**

**– రైతులకు తెలియకుండానే ఖాతాలు రద్దు, నూతన ఖాతాల సృష్టి**

**– సెంటినరి కాలనీ కేడిసీసీ బ్యాంక్ ముందు రైతుల ఆందోళన**

**రామగిరి, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**

బ్యాంకు మేనేజర్ అత్యుత్సాహంతో ఖాతాలో పడే రుణమాఫీ పైకం రూ. 58, 12000 వెనక్కి వెళ్లి పిడి అకౌంట్ లో ఫ్రీజ్ కావడంతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన చేసిన ఘటన రామగిరి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని సెంటినరి కాలనీ శాఖ కేడీసీసీ బ్యాంకు లో క్రాప్ లోన్ తీసుకున్న 54 మంది రైతులకు ప్రభుత్వం అందించిన రుణమాఫీ నిధులు తమ ఖాతాల్లో జామ కాలేదని సోమవారం బ్యాంక్ ఎదుట భాదిత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. డిసెంబర్ 2023 లో క్రాప్ లోన్ తీసుకున్న రైతుల ఖాతా వివరాలను ప్రభుత్వ యంత్రాంగానికి అందించినప్పటికీ, ఫిబ్రవరి 2024లో ఖాతా రెన్యూవల్ పేరుతో వడ్డీ కట్టించుకుని, అప్పటివరకు ఉన్న లోన్ ఖాతాను రైతులకు ఎవరికి కనీస సమాచారం ఇవ్వకుండానే రద్దు పరిచి నూతన ఖాతాను సృష్టించారని, రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా ఖాతాలను ముయడం, కొత్త ఖాతాలను తెరవడం ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలోనే రుణమాఫీ లిస్ట్ లో ఎంపికైనప్పటికీ, అప్పటి బ్యాంకు మేనేజర్ రామకృష్ణ చేసిన అత్యుత్సాహంతో ప్రభుత్వం విడుదల చేసిన నిధులు వెనక్కి వెళ్లి పోవడం జరిగిందన్నారు. క్రాప్ లోన్ తీసుకున్న ఖాతా



లను రైతులకు తెలియకుండా అసలు ఎలా రద్దు చేస్తారు, అందుకు అవసరం ఏమొచ్చింది అనే ప్రశ్నను రైతులు ప్రధానంగా లేవనేత్తుతున్నారు. రన్నింగ్ అకౌంట్లను రద్దు పరచడమే కాక రైతులకు తెలియకుండా నూతన ఖాతాలను ఎందుకు తెరిసారన్నారు. ప్రభుత్వానికి అందించిన వివరాలన్న ఖాతాలను రద్దు చేయడం వల్లే, రుణమాఫీకి ఎంపికైన ఖాతాలు పనిచేయకపోవడంతో, ప్రభుత్వం అందించిన రుణమాఫీ నిధులు ఖాతాలో జమ కాకుండా వెనక్కి వెళ్లిపోవడంతో నష్టపోయామని వాపోతున్నారు. బ్యాంకు మేనేజర్ చేసిన తప్పిదం వల్ల రుణమాఫీ కాకపోవడంతో, కొత్త రుణాలు అందక పెట్టుబడికి బయట అధిక వడ్డీ తో అప్పు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బ్యాంకు అధికారులు స్పందించి, తమకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించి రుణమాఫీ నిధులు ఖాతాలో జమ చేసేలా కృషి చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

# వార్డు సభల నిర్వహణపై సమావేశం



**చొప్పదండి, జనవరి 20 (ప్రజా జ్యోతి ):**

మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో వార్డు అధికారుల సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం ఈనెల 21, 22 తేదీల్లో 14 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించాలని నిర్ణయించారు. వార్డు సభలకు హాజరైన ప్రజల సమక్షంలో ఆహార భద్రత కార్డుల మంజూరు కోసం అర్హులైన వారి పేర్లు చదివి వినిపిస్తారని పేర్కొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

**కొడిమ్యాల,జనవరి 20,(ప్రజాజ్యోతి ):**

మండలం శ్రీరాములపల్లి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా దొమకొండ ఉదయ్ కుమార్,ఉపాధ్యక్షుడిగా బండపెల్లి తిరుపతి,ప్రధానకార్యదర్శిగా దొమకొండ జలందర్,గౌరవ అధ్యక్షుడిగా బండపెల్లి అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



# ఎం.ఈ.ఓ కు మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ వినతి పత్రం




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 20, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మెట్పల్లిలోని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ కి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వారు పెరుగుతున్న ధరల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని ఆదేశించారు వీటి ధర ఒక కోడి గుడ్డుకు 5 రూపాయల చొప్పున ఇస్తామన్నారు కానీ మార్కెట్ ధర రూ 8 గా ఉన్నాయి దీనికి అదనంగా 3 రూ నష్టపోతున్నామన్నారు కావున మార్కెట్ ధరలకు అనుకూలంగా కోడిగుడ్డు ధరలు లేనందువలన విద్యార్థులకు అందించలేమని ప్రభుత్వమే పూర్తిగా కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు అలాగే ప్రభుత్వం చెల్లిస్తామన్న 10,000 రూపాయల వేతనం వెంటనే చెల్లించాలి. మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 25 రూ చెల్లించాలి, వంట సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలి గత 9 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎండి ఉస్మాన్ మధ్యాహ్న భోజన వర్కర్స్ పి సులోచన, కే సరస్వతి, లావణ్య, గంగు, భారత, శారద, భూమన్న, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





*జగిత్యాల క్రైమ్ జనవరి 20 ప్రజా జ్యోతి:*

గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ సిబ్బంది రిలే నిరాహార దీక్ష

*జగిత్యాల్ టౌన్, జనవరి 20, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లాలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ సిబ్బంది రెగ్యులరైజేషన్ కోసం స్థానిక సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష. ఈ విషయాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ మేము తెలంగాణ విద్యుత్ సంస్థలో గత 18 సంవత్సరాల పైబడి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులమైన మమ్ములను పర్మినెంట్ చేస్తామని ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ హామీని వారు విస్మరించిన సమయంలో విద్యుత్ సంస్థలోని కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులమైన మేము 2016 సంవత్సరంలో ఉద్యమం చేయగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మమ్ములను పర్మినెంట్ చేస్తామని చెప్పి 2017 వ సంవత్సరం జులై 28వ రోజున ట్రేడ్ యూనియన్స్ మరియు విద్యుత్ సంస్థ కలిసి 12(3) ఆఫ్ ద ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టివ్ 1947 ప్రకారం అగ్రిమెంట్ చేసుకుని తేదీ 2017 సంవత్సరం జూలై 29 రోజున మమ్ములను విలీనం చేస్తూ మాకు ఆర్డర్ ఇచ్చినారు. మరుసటి రోజు కొంత మంది నిరుద్యోగులు కోర్టులో కేసు వేయగా ఆ కేసు ఆర్టిజన్ కార్మికులమైన మేము చందాల ద్వారా డబ్బులు జమచేసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేసు వాదింప చేసుకోగా రాష్ట్ర అత్యున్నతమైన న్యాయస్థానం నుండి తేదీ 2018 సెప్టెంబర్ 18 రోజున మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది అని అన్నారు . కానీ కాంట్రాక్టు కార్మికులను 12(3) ఆఫ్ ద ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్ట్ 1947 ప్రకారం పర్మినెంట్ చేసుకునే వెసులుబాటును విద్యుత్ సంస్థకు,



రాష్ట్ర ప్రభుత్వానికి కల్పిస్తూ కోర్టు తీర్పు వెలువరించినారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో కూడా చెప్పించినారు. ఈ ప్రభుత్వం ఉద్యోగాల లెక్కలలో కూడా అసెంబ్లీలో కూడా విద్యుత్ సంస్థలో 23667 మందిని పర్మినెంట్ చేసినామని చెప్పినారు. ఆ తర్వాత విద్యుత్ సంస్థ యాజమాన్యం పూర్తిస్థాయిలో పర్మినెంట్ చేయకుండా మొదటి ఆర్డర్ ను రద్దు చేసి కొత్త ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ తెరపైకి తెచ్చి మమ్ములను పర్మినెంట్ చేయకుండా నేరుగా వేతనాలు మాత్రమే ఇస్తున్నారు. సంస్థ ఉద్యోగులు మాట్లాడుతూ సమాజం దృష్టిలో మేము పర్మనెంట్ కార్మికులము. కానీ ప్రభుత్వం, విద్యుత్ సంస్థల లెక్కల ప్రకారం మేము ఔట్సోర్సింగ్ కార్మికులము. అంతేకాకుండా మేము ఒక్కో సబ్స్టేషన్లో ఐదుగురు చేయవలసిన పనిని ఇద్దరితో ముగ్గురు తో చేపిస్తున్నారు. సంవత్సరానికి 365 రోజులు ఉండగా 450 పైన డ్యూటీలు చేపిస్తున్నారు. కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల షిఫ్ట్ డ్యూటీ వారాంతపు సెలవు ఓవర్ టైం చేపిస్తే ఓవర్ టైం వేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇవ్వకుండా కార్మిక చట్టం ప్రకారం శ్రమదోపిడీకి వెట్టిచాకిరి గురి అవుతున్నాము. మాకు చాలీ, చాలని జీతాలతో భద్రతలనేని ఉద్యోగం చేస్తూ మానసిక క్షోభ అనుభవిస్తున్నాము. అంతేకాకుండా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వారి అనారోగ్యాలను చూసుకోలేక కొన్ని సందర్భాలలో తల్లిదండ్రులు చనిపోతే కూడా సకాలంలో చేరుకోలేక సిబ్బంది కొరతతో ఇలా వారం రోజులు డ్యూటీలో ఉండవలసిన దయనీయమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా ఇన్ని రోజులు డ్యూటీలు చేసుకుంటూ వస్తూ ఉంటే ఏదో ఒక రోజున పర్మినెంట్ అవుతామనే ఆశతో చావలేక బ్రతకలేక, బ్రతుకు బండిని లాగిస్తున్నాము. మాకు రిటర్మెంట్ అయితే సర్వీస్ లేదు గ్రాడ్యూటీ లేదు, కాలి చేతులతో కాలుతున్న కడుపులతో రిటైర్ అవుతున్న కార్మికులము మేము రిటైర్ అయిన మరుసటి రోజు నుండి ఉపాధి లేక కుటుంబ పోషణకు అడ్డా కూలీల మారుతున్న మా ఆర్టిజన్ కార్మికులము మేము మా ఉద్యోగులకు స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్ ప్రకారం గ్రేడ్ మార్చడం వలన ఆవరేజ్ గా మూడు వేల రూపాయల నుండి 5000 వరకు పెరుగు జీతం పెరుగుతుంది అనగా 20వేల మందికి నెలకు 10 కోట్ల మేర డిపార్ట్మెంట్ పైన, ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతుంది కానీ మేము పర్మినెంట్ ఉద్యోగులము కాము మమ్ములను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇచ్చినట్లయితే ప్రస్తుతం తీసుకుంటున్న జీతభత్యాలు మాత్రమే తీసుకుంటాం ప్రభుత్వ ఉద్యోగులమవుతాం మేము పర్మనెంట్ అవ్వడం కోసం ప్రభుత్వం పైన ఆర్థిక భారం తగ్గించడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అని అన్నారు. అంతేకాకుండా మాకు విద్యార్థుల అర్హతలను బట్టి రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మరియు సబార్డినెంట్ సర్వీస్ రూల్స్ 1996 తెలంగాణ అడాప్షన్ ఆర్డర్ 2016 ఇష్యూడ్ ఆన్ జీవో ఎంఎస్ నెంబర్ 196 డిపార్ట్మెంట్ తేదీ 28 మే 2016ను ఉపయోగించి ఒక సర్వీస్ రూల్స్ నుండి మరొక సర్వీస్ రూల్స్ కి సర్వీస్ మార్పుతో నియామకం చేయుటకు అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అను చట్టం ఉపయోగించి మరియు జెన్కో లోని జీవో నెంబర్ 308/ పిజియన్ హెచ్ ఆర్2007 అను జీవో ప్రకారం విద్యుత్ ఒక సర్వీస్ రూల్ లో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన వారిని అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అను జీవోను ఉపయోగించి మమ్ములను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇప్పించగలరని అంతేకాకుండా మీరు మరియు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి చేసిన పాదయాత్రలో పాదయాత్రలో మేము. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిజన్ కార్మికుల పూర్తిస్థాయి పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చినారు. మీరు ఇచ్చిన మాట ప్రకారము ప్రభుత్వం మానవతా దృక్పథంతో దయార్థ హృదయంతో ఆలోచించి మమ్ములను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇచ్చే పూర్తిస్థాయి పర్మినెంట్ చేయగలరని మా 20 వేల కుటుంబాలను నిత్యం వెలిగే దీపం అవ్వాలని అవుతారని మేము మా రక్షణ వేడుకుంటున్నాం అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్షల విద్యుత్ శాఖ కార్మికులు 150 నుండి 200 మంది వరకు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల, జనవరి 20, (ప్రజా జ్యోతి)*

జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు గాంధీ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలను నాయకులతో సందర్శించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు స్థానిక కౌన్సిలర్ నక్క జీవన్ మాజీ ఎంపీపీ రమేష్ బాబు గారు బొల్లి శేఖర్ మధు గిరిధర్ గంగన్న తిరుపతి జమాలకర్ రావు కొమురయ్య మల్లయ్య హన్మండ్లు నందం గోపాల్ రాజేందర్ అశోక్ గంగాధర్ లక్ష్మణ్ మరియు యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు గుండ మధు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి వినయ్ నాగేంద్ర కిషోర్ విజయ్ వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రధానంగా విద్య వైద్యం ప్రాథమిక హక్కుగా పేర్కొనాలి విద్యకు సంబంధించి పట్టణాలలో మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణాలకు సంబంధించి స్థలం అనేది సమస్యగా భావిస్తుంటాం గ్రామీణ ప్రాంతాలలో అయితే అక్కడ స్థానికంగా ఉండేటువంటి గ్రామ పెద్దలు స్థలాన్ని కల్పింపచేయటం స్కూల్ భవన నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు జగిత్యాల పట్టణానికి సంబంధించి నాకు ఉన్న అనుభవంతో 100% ప్రభుత్వ పాఠశాలలు సొంత భవనాలలో నిర్వహింప చేసే విధంగా నిర్మాణం చేసుకోవడం జరిగింది అని అన్నారు ఏ పట్టణంలో కూడా మున్సిపాలిటీలలో ప్రభుత్వ పాఠశాలలు అన్నీ కూడా సొంత భవనాలలో నిర్వహణ కొనసాగించుకునేటువంటి అవకాశం తక్కువ ఈ గాంధీ నగర్ నిరుపేద వర్గాలు నివాసిత ప్రాంతం దళితులు బలహీన వర్గాలు గాంధీ నగర్ గతంలో హై స్కూల్ ప్రైమరీ స్కూల్ అన్ని కలిసి ఉండే అప్పుడు ప్రైమరీ స్కూల్ ని ప్రాంతానికి అందుబాటులో ఉండాలని భావనతోని స్థానికుల సహకారంతో 5 గుంటల భూమి కొనుగోలు చేసి ప్రత్యేకంగా ప్రైమరీ స్కూలుకు స్వంత భవనం నిర్మాణం చేసుకున్నాం హై స్కూల్ సంబంధించి కూడా తరగతి గదులకు కొరత ఉండడంతోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఎస్ డి పి స్పెషల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద 20 లక్షల రూపాయలు మంజూరు పొందడం జరిగింది 20 లక్షల తోని 1 + 1 రెండు తరగతి గదులు నిర్మాణం చేసుకుంటే రాబోయే 3 , 4 మాసాలలో తరగతి గదులు పూర్తి జరుగుతే రాబోయే సంవత్సరం పూర్తిగా పిల్లలకు సౌకర్యం కలిగించిన వారిమి అవుతాం అన్న భావన వ్యక్తం చేస్తున్న జగిత్యాల పట్టణానికి సంబంధించి పక్కన అమీనాబాద్ అల్పసంఖ్యక ప్రాంతాలు నివాసిత ప్రాంతం పాఠశాల మంజూరుతో పాటుగా పాఠశాల భవనం కూడా స్థలం సేకరించి నిర్మాణం చేశాం ఇస్లాంపుర ఉస్మాన్ పుర గంజ్ లో తైతనియా స్కూలుకు సంబంధించి పురాతనమైన భవనాన్ని కొనుగోలు చేసి భవన మరమ్మత్తులతో పాటు నిర్మాణం కూడా చేశాం అలాగే కీలగడ్డ పాఠశాలకు సౌకర్యం కల్పించాలని స్థలాన్ని సేకరించి నిర్మాణం చేసి అక్కడ పాఠశాలను నిర్వహిస్తున్నాం మంచినీళ్ళ బావి 12 వార్డులోనే అక్కడ కూడా స్థలాన్ని సేకరించి భవన నిర్మాణం చేసుకొని పాఠశాల నిర్వహిస్తున్నాం వీక్లీ బజార్ హై స్కూల్ గాని ఉర్దూ మీడియం స్కూల్ గానీ కొత్తవాడ స్కూల్ కొత్తవాడ స్కూల్ అక్కడ రైతులు మున్నూరు కాపు సంఘ భవనం నిర్మాణం చేసుకుంటామని స్థలాన్ని సేకరించుకున్నారు వారికి విద్య యొక్క ప్రాధాన్యత తెలియజేసీ వారు సంఘ భవనానికి సేకరించుకున్న స్థలాన్ని కొత్తవాడ హైస్కూల్ కొరకు వారితోనే డొనేట్ చేయించాను విజయపురి హై స్కూల్ నిర్మాణం పూర్తి చేసుకుంటే 100% ప్రభుత్వ స్కూళ్లకు సొంత భవనాలను నిర్మాణం చేసుకున్న వారిమి అవుతాం విజయపురి స్కూల్ కి కూడా నిధులు 10 లక్షలు పొందడం జరిగింది వేసవి కాలంలో నిర్మాణం పూర్తి చేసుకొని రాబోయే సంవత్సరం సొంత భవనంలో పాఠశాల నిర్వహించుకోవచ్చు నాకున్న అనుభవంతోనే విద్య అనేది ప్రధానం నిరుపేద వర్గాలకు విద్య అందుబాటులోకి తేవాలని భావన సంకల్పంతోని జగిత్యాల పట్టణం ప్రాథమిక స్థాయి విద్య హై స్కూల్ స్థాయి విద్యతో పాటుగా ఉన్నత విద్య కూడా ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా మహిళా డిగ్రీ కళాశాల వాస్తవంగా మహిళా డిగ్రీ కళాశాల దూర ప్రాంతం అయితే వారికి ఇబ్బందికరంగా ఉంటుంది అన్న భావనతోని ఒకప్పుడు ఇరిగేషన్ కార్యాలయం ఉన్నటువంటి భవనాన్ని మహిళా డిగ్రీ కళాశాలకు ఇచ్చి మహిళా డిగ్రీ కళాశాల అది పీజీ కళాశాలగా రూపు దిద్దుకోవడంతో పాటుగా ఈరోజు అటానమస్ స్టటస్ గా ఆ స్థాయికి మనం పెంపొందించుకోవడం జరిగింది జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పోలాస వ్యవసాయ కళాశాల ఉపాధి శిక్షణకు సంబంధించి న్యాక్ శిక్షణ ట్రైనింగ్ సెంటర్ ఐటిఐ కళాశాల అన్ని కూడా జగిత్యాల జిల్లా కేంద్రం కాబడటంతోని వైద్య కళాశాల కూడా రావడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో విద్యా సౌకర్యాలు ఉన్నటువంటి పట్టణం ఏది ఉండదు అన్ని సౌకర్యాలు మనం ఇక్కడ కల్పించుకున్నాం ఈ రాష్ట్ర భవిష్యత్తు





విద్యపై ఆధారపడి ఉంది కాబట్టి నిరుపేద వర్గాల పిల్లలకు సౌకర్యాలు కల్పించాలన్న భావనతోని పక్కన ఉన్న తాటిపల్లి తుర్కకాశి నగర్ నుండి పిల్లలు రెండు కిలోమీటర్ల దూరం నడిచి పోవడం గమనించి ఆ నిరుపేద వర్గాలు వారిని సమీకరించి స్థలం సేకరింప చేయబడే విధంగా వారితో ఒక రెండు గంటల స్థలాన్ని సేకరింప జేసి అక్కడ ఒక 10 లక్షల రూపాయల మంజూరు పొంది రాబోయే సంవత్సరం పూర్తిస్థాయిలో భవనం సదుపాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అలాగే గాంధీనగర్ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం స్పెషల్ క్లాసులకు వస్తున్నారు కాబట్టి వారికి ప్రేయర్ విరామ సమయంలో టిఫిన్ సదుపాయం కలిపిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తెలిపారు.